




RNI NO: APTEL/2014/5832

# నవతరం

తెలుగు దిన పత్రిక

ఎడిషన్ ఇంచార్జ్: నవచైతన్య శిరిగిరి

సంపుటి: 13, సంచిక: 263, 01-10-2026 గురువారం వెల:1/- పేజీలు: 4

శ్రీకాకుళం - విజయనగరం - విశాఖపట్నం - రాజమండ్రి


## రూ. 55.74 కోట్లతో.. అరసవల్లి అభివృద్ధి

**కేంద్రం నిధుల మంజూరుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం**

**అరసవల్లి అభివృద్ధికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవ.. రూ.55.74 కోట్ల కేంద్ర నిధులు**



శ్రీకాకుళం, సెప్టెంబర్ 30: ప్రసిద్ధ సూర్యక్షేత్రమైన అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థాన సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 'స్వదేశ్ దర్శన్-2.0' పథకం కింద రూ. 55.74 కోట్ల భారీ ఎత్తున నిధులు మంజూరు చేయడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.

ఈ నిధుల సాధన కోసం కేంద్ర స్థాయిలో ప్రత్యేక చొరవ చూపి అహర్నిశలు కృషి చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు నియోజకవర్గ ప్రజల తరఫున ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు నిరంతర సంకల్పం, పట్టుదల వల్లే శ్రీకాకుళం జిల్లా ఆధ్యాత్మిక కీర్తి కిరీటమైన అరసవల్లి పుణ్యక్షేత్రం నేడు అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా సరికొత్త రూపు సంతరించుకోబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అలాగే, ఈ క్షేత్ర అభివృద్ధి ప్రాధాన్యతను గుర్తించి నిధుల విడుదలకు పూర్తి సహకారం అందించిన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శెకావత్, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఆలయాల ఆధునీకరణకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గార్లకు అచ్చెన్నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానున్న నేపథ్యంలో, దేశ విదేశాల నుంచి అరసవల్లికి విచ్చేసే భక్తులు, యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరగనుందని.. ఈ తరుణంలో మంజూరైన ఈ నిధులు ఉత్తరాంధ్ర పర్యాటక రంగానికి సరికొత్త బాటలు వేస్తాయని ఆయన పేర్కొన్నారు.

## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ధ్యేయం

నవతరం, పొందూరు, (సెప్టెంబర్ 30) : కూటమి ప్రభుత్వంలో మహిళలే మహారాణులని, వారిని కేవలం స్వయం సహాయక సంఘాల సభ్యులుగానే కాకుండా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. పొందూరులోని సాయిబాబా వీవర్స్ సొసైటీ నూతన భవనంలో డీఆర్‌డీఏ-సెర్ప్ ఆధ్వర్యంలో ఖాదీ క్లస్టర్ ఏర్పాటులో భాగంగా



మహిళలకు 20 మగ్గాలపై నిర్వహించనున్న ఉచిత చేనేత శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం వారిరువురూ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఆధునిక పద్ధతుల్లో నాణ్యమైన చీరల తయారీపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన పొందూరు చేనేత సంప్రదాయాన్ని ఆధునిక సాంకేతికతతో అనుసంధానించి మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు స్థానికంగానే ఉపాధి మార్గాలు చూపిస్తూ ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపొందించినట్లు వివరించారు.

అప్పట్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన డ్వాక్రా వ్యవస్థ వల్ల నేడు మహిళా సంఘాలకు బ్యాంకుల నుంచి పెద్ద ఎత్తున రుణాలు లభిస్తున్నాయని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుని కుటుంబాలకు ఆసరాగా నిలవాలని కూన రవికుమార్, స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. శిక్షణ పొందిన మహిళలకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మార్కెటింగ్ అవకాశాలను సైతం సమకూరుస్తామని, పొందూరు ఖాదీ ప్రాశస్త్యాన్ని పునరుద్ధరిస్తూ చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకొస్తామని వెల్లడించారు. మహిళలు ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్ సహా స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, చేనేత రంగ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ప్రయోజనాలపై కృతజ్ఞతలు

**రెండు డీఏలు, సరెండర్ లీవ్స్ మంజూరుపై హర్షం**

**అదనపు క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పునరుద్ధరణకు అభినందనలు**

**మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన ఏపీఎన్జీవో నేతలు**



నవతరం - శ్రీకాకుళం, సెప్టెంబరు 30: ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలు, సరెండర్ లీవ్స్, అదనపు క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పునరుద్ధరణ తదితర ప్రయోజనాలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీఎన్జీవో సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం శ్రీకాకుళంలో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కలిసి అభినందనలు తెలిపారు. ఏపీఎన్జీవో సంఘం పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తమ నాయుడు, జేఏసీ చైర్మన్, జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని కలిశారు. ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్ ప్రయోజనాలు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. మిగిలిన సమస్యలను కూడా ప్రభుత్వం చొరవతో పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయి వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి చల్లా శ్రీనివాసరావు, కంట జయరావు, ఎల్. జగన్‌మోహన్‌రావు, పైడి శ్రావణి, జి. లలిత, బొత్స శ్రీనివాసరావు, బారకల నవీన్, పి. నర్సునాయుడు, ఉమామహేశ్వరరావు, జే. వేణుగోపాల్, రాజ్‌కుమార్, ఎర్రన్నాయుడు, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై కాంగ్రెస్ నిరసన

**ఎన్నికల సంఘం పారదర్శకతపై ప్రశ్నలు... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామాకు డిమాండ్**




### ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర దర్యాప్తు జరపాలని వినతి

### తొలగించిన అర్హులైన ఓటర్లను తిరిగి చేర్చాలని డిమాండ్

నవతరం - శ్రీకాకుళం, సెప్టెంబరు 30: ఓటర్ల జాబితా సవరణ, ఎస్ఐఆర్ (Special Intensive Revision) ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటూ శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ గేటు వద్ద నిరసన చేపట్టారు. డీసీసీ అధ్యక్షుడు సనపల అన్నాజీ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కిల్లి కృపారాణి మాట్లాడుతూ.. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలా కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగించారంటూ కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలకు ఎన్నికల సంఘం ఆధారాలతో సమాధానం ఇవ్వాలని కోరారు.

అర్హులైన పౌరుల ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఓటర్ల జాబితా విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై పారదర్శక, నిష్పక్షపాత దర్యాప్తు (మిగతా 2వ పేజీలో)

నవతరం
తెలుగు దిన పత్రిక

# విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలి




- **ఆదిత్య కళాశాలల డైరెక్టర్ బీఎస్.చక్రవర్తి, కళాశాల ప్రిన్సిపాల్ యన్వి వేణుగోపాల్**
- **కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ యస్ యస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు**

(శ్రీకాకుళం పట్టణం - నవతరం) స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డులో గల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవాణ్ని ఆదిత్య కళాశాలల డైరెక్టర్ బీఎస్.చక్రవర్తి, కళాశాల ప్రిన్సిపాల్ యన్వి.వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ యన్వి. వేణుగోపాల్ మాట్లాడుతూ సేవాభావం విద్యార్థిదశ నుంచే అలవర్చే దిశగా జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించారని, విద్యార్థులు చదువులతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ విద్యార్థి దశలో అమూల్యమైన విలువలను మరియు సామాజిక స్పృహను అలవర్చుకోవాలని, తద్వారా వాళ్ళ మానసిక పరిణితి చెంది అత్యుత్తమ నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. డైరెక్టర్ బీఎస్.చక్రవర్తి మాట్లాడుతూ జాతీయ సేవ పథకం ఒక విద్యార్థికి పర్సనాలిటీ డెవలప్మెంట్ కొరకు ఉపయోగపడుతుందని, విద్యార్థులు ఉత్సాహంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మంచి పౌరులుగా ఎదగాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వక్తృత్వం, వ్యాసరచన, పాటల పోటీలను నిర్వహించి విజేతులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జిజి.సుబ్రహ్మణ్యం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎల్ మోహన రావు, యస్వి.దుర్గాప్రసాద్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాపై కాంగ్రెస్ నిరసన

(మొదటిపేజీ తరువాయి)

జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, అర్హులైన ఓటర్లను తిరిగి జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కోరారు.డీసీసీ అధ్యక్షుడు సనపల అన్నాజీ రావు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం శ్రీకాకుళం ఆర్డీవోకు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో డాక్టర్ కిల్లి రామ్మోహన్‌రావు, డాక్టర్ జీవితేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రెల్ల సురేష్, మాజీ డీసీసీ అధ్యక్షుడు అంబటి కృష్ణారావు, డీసీసీ ఉపాధ్యక్షులు దేశెల్ల గోవింద మల్లిబాబు, కరిమజ్జి మల్లేశ్వరరావు, బచ్చు కృష్ణవేణి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు కొత్తకోట సింహాద్రినాయుడు, కె.వి.ఎల్.ఎస్. ఈశ్వరి, మామిడి సత్యనారాయణ, మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, ఆబోతుల వెంకట్‌నాయుడు, బస్వా షణ్ముఖరావు, లఖినేని నారాయణరావు, ఇజ్జురోతు రమణ, గొంటి రామారావు, కొత్తకోట లక్ష్మి, పూడి కిరణ్‌కుమార్, తిర్రి శాంతారావు, తంగుడు రమణయ్య, బద్రి సీతమ్మ, గొల్లపల్లి దాలయ్య, కొత్తకోట జోగినాయుడు, గుంట కర్ణవీరుడు, కృష్ణమోహన్, వై.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేని జీవనశైలితో మెరుగైన కంటిచూపు...




సంతబొమ్మాళి, నవతరం : సంతబొమ్మాళి మండలం నౌపాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఓ పరిమళ పర్యవేక్షణలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఆప్తాలమిక్ అధికారి ఎం ఆర్ కె దాస్ 215 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 34 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి వారికి ఉచిత కళ్లద్దాలు పంపిణీ కొరకు సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ చదివేటప్పుడు వ్రాసేటప్పుడు సరైన వెలుతురులో చదవడం రాయడం చేస్తూ కంటిపై ఒత్తిడి లేకుండా వారి జీవనశైలి ఉన్నట్లయితే దృష్టిలోపం రాకుండా చేయవచ్చున్నారు. దృష్టిలోపం ఉన్నవారు ప్రతి ఏడాది తప్పనిసరిగా కంటి పరీక్ష చేసుకోవాలన్నారు. విద్యార్థులు నిపుణులు సూచించిన కళ్లద్దాలు తప్పనిసరిగా ప్రతినిత్యం ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం భానుప్రకాష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం

**సుదీర్ఘ సేవలకు అభినందనలు**

**శాలువాలు, పూలమాలలతో సత్కారం**

**జ్ఞాపికలు అందజేసిన అదనపు ఎస్పీ శ్రీనివాసరావు**

నవతరం-శ్రీకాకుళం, సెప్టెంబరు 30: శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి బుధవారం ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను జిల్లా అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ-2 జే. రామారావు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి.పి. దాస్, ఆర్మ్ రిజర్వ్ విభాగం ఏఆర్ఎస్ఐ లక్ష్మణ్ దేవ్‌లను సత్కరించారు. ఉద్యోగ విరమణ పొందిన అధికారులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పోలీసు శాఖలో వారు అందించిన సేవలను అదనపు ఎస్పీ అభినందించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పోలీసు కార్యాలయ ఏవో సీహెచ్ గోపీనాథ్, ఆర్ఐ శంకర్ ప్రసాద్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ నాయుడు, కార్యవర్గ సభ్యులు భుజంగరావు, జగదంబ తదితరులు పాల్గొన్నారు.

# ఏనేటి కోండ్స్ కులం గుర్తొచ్చేది ఎన్నికల ముందేనా?!

**ఓట్ల కోసమే సర్టిఫికెట్ నాటకమా?**

**ఎస్టీ హోదా పోరాటంపై ఈడబ్ల్యూఎస్‌తో నీళ్లు చల్లుతున్నారా?**

**పింఛన్ పేరుతో బెదిరించి కండువాలు కప్పుతున్నారని ఆరోపణ**

నవతరం - కోటబొమ్మాళి, సెప్టెంబరు 30: ఏనేటి కోండ్స్ కులానికి ఎస్టీ సర్టిఫికెట్ల అంశం మరోసారి రాజకీయ చర్చకు దారితీసింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ అంశం తెరపైకి రావడంపై వైసీపీ నేతలు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడి తీరును ప్రశ్నించారు. బుధవారం కోటబొమ్మాళిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైసీపీ కోటబొమ్మాళి మండల అధ్యక్షుడు సంపతిరావు హేమసుందర్‌రాజు, మాజీ జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మాజీ ఎంపీపీ రోణంకి ఉమామల్లయ్య మాట్లాడారు.

ఏనేటి కోండ్స్ కులం ఎస్టీ గుర్తింపు కోసం దశాబ్దాలుగా పోరాటం చేస్తోందని, ప్రతి ఎన్నికల సమయంలో హామీలు రావడం.. అనంతరం ఆ అంశం మరుగునపడటం జరుగుతోందని వారు ఆరోపించారు. గతంలో కూడా సర్టిఫికెట్లు ఇప్పిస్తామని చెప్పి అధికారుల కార్యాలయాల చుట్టూ తిప్పారని, ఎన్నికల అనంతరం సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు ముందు మళ్లీ ఈ అంశం తెరపైకి రావడంపై వారు అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడిచినా ఏనేటి కోండ్స్ కులం ఎస్టీ గుర్తింపు అంశంపై అసెంబ్లీ, పార్లమెంట్ స్థాయిలో గానీ, కేంద్రానికి ప్రతిపాదనల రూపంలో గానీ తగిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని వారు ఆరోపించారు. అదే సమయంలో ఈడబ్ల్యూఎస్ అంశాన్ని తెరపైకి తీసుకురావడంపై ప్రశ్నలు సంధించారు. ఈడబ్ల్యూఎస్ ద్వారా ఏనేటి కోండ్స్ కులాన్ని ఓసీ కేటగిరీగా పరిగణిస్తున్నారా? ఎస్టీ హోదా కోసం సాగుతున్న పోరాటాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నమా? అని ప్రశ్నించారు.

గ్రామాల్లో ప్రజలను పింఛన్లు, ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల పేరుతో భయపెట్టి పార్టీ కండువాలు కప్పిస్తున్నారని మాజీ జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు ఆరోపించారు. మరోవైపు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ ఎంపీపీ రోణంకి ఉమామల్లయ్య విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన సమాధానం ఇస్తారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏనేటి కోండ్స్ కులం ఎస్టీ గుర్తింపు సమస్యను పరిష్కరించడంతో పాటు, ఈడబ్ల్యూఎస్ అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు.



# కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి ఏఐ శిక్షణ

## పరిపాలనలో ఏఐ వినియోగం పెరగాలి: జిల్లా కలెక్టర్



శ్రీకాకుళం, సెప్టెంబరు 30: పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగించడం ద్వారా పని సులభతరం కావడమే కాకుండా వేగవంతమవుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో టైపిస్టులు, జూనియర్ సహాయకులు, సీనియర్ సహాయకులు, సెక్షన్ సూపరింటెండెంట్లు తదితర పరిపాలనా సిబ్బందికి ఏఐ పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వివిధ కృత్రిమ మేధ (ఏఐ) యాప్‌ల ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలను ఏ విధంగా తయారు చేయాలి? కార్యాలయ సాధారణ పరిపాలనలో వీటిని ఏ విధంగా ఉపయోగించాలి? ఏ ఏ విభాగాల్లో దీన్ని అన్వయించవచ్చు? అనే విషయాలను ఉదాహరణలతో సహా వివరిస్తూ, సిబ్బందిచే ప్రాక్టీస్ చేయించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. కార్యాలయాల్లో పని ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు మరింత మెరుగ్గా, వేగవంతంగా సేవలు అందించడానికి ప్రతి ఒక్కరూ తగిన శిక్షణ పొంది నిరంతరం ప్రాక్టీస్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ హరిఓం పాండ్యా, డీఆర్ఓ విశ్వేశ్వరరావు, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ ఇంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్ఆర్సీపీ హయాంలో మంజూరైన రైతు బజార్ కు అప్పట్లో అడ్డంకులు సృష్టించిన టీడీపీ, ఇప్పుడు అదే కాశీబుగ్గ జంక్షన్ స్థలంలో కొనసాగింపుపై ప్రశ్న సోషల్ మీడియాలో నిజం పోస్ట్ చేసినందుకు తూముల శ్రీనివాసరావు టార్గెట్ - భర్త లేని సమయంలో భార్యను బెదిరించిన తీరు, ఎమ్మెల్యే గౌతు శిరీష ఫోన్ సంభాషణ కలకలం మంగళవారం రాత్రి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు - భరోసా, రెడ్ బుక్ పాలనపై ఘాటు విమర్శలు.....**

# పారిశ్రామికవేత్త కుటుంబంపై దాడి

## హాట్ టాపిక్ గా మారిన రెడ్ బుక్ రాజకీయం..



*ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి వైఎస్ఆర్సీపీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తో పాటు వైఎస్ఆర్సీపీకి చెందిన ముఖ్య నేతలు తూముల శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. జరిగిన ఘటనపై ఆరా తీసి, వారి కుటుంబానికి అండగా వైఎస్ఆర్సీపీ ఉంటుందంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పలరాజు మాట్లాడుతూ, ఇటువంటి ఘటనలతో వైఎస్ఆర్సీపీ శ్రేణులను భయపెట్టలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరినైనా ప్రశ్నించే అధికారం ప్రతి పౌరుడికి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక భారత రాజ్యాంగం అనుసరించి పరిపాలన కొనసాగడం లేదని, కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం కొనసాగడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇటువంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఇంట్లో మగవారు లేకుండా మహిళలపై మాటల దాడులకు సైతం తెగబడి, బెదిరింపులకు పాల్పడడం మంచిది కాదని, అందుకు తగ్గ మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని డాక్టర్ అప్పలరాజు హెచ్చరించారు. తూముల శ్రీనివాసరావు లాంటి ప్రముఖ పారిశ్రామికవేత్త కుటుంబంపైనే దాడికి తెగబడితే, ఇక పలాసలో సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడని ప్రశ్నించారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజలే అంతిమ నిర్ణేతలని హెచ్చరించారు.*

పలాస, సెప్టెంబర్ 30: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఇప్పుడు రైతు బజార్ అంశం ఎవరి నోట విన్నా వినిపిస్తున్న హాట్ టాపిక్ గా మారింది. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడాల్సిన ఒక మంచి పథకం చుట్టూ రాజకీయ క్రెడిట్ చోరీ, ఆ తర్వాత సోషల్ మీడియాలో నిజం రాసినందుకు ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త ఇంటిపైకి వెళ్లి ఆయన భార్యను బెదిరించే దారుణం జరగడం పలాస చరిత్రలోనే చీకటి అధ్యాయంగా మారింది. శాంతికి నిలయమైన పలాసను మళ్లీ 2014-2019 నాటి భయానక, రౌడీ రాజకీయాల వైపు తీసుకెళ్తున్నారా అనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది.

*అసలు సబ్జెక్ట్ లోకి వెళితే, పలాస రైతు బజారు నాడు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో మంజూరైంది. రైతులు పండించిన కూరగాయలను దళారులు లేకుండా నేరుగా వినియోగదారులకు అమ్ముకునేందుకు వీలుగా, రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఈ రైతు బజార్ ను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. శాశ్వత భవన నిర్మాణం పూర్తయ్యే వరకు తాత్కాలికంగా కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ వద్ద గల ఒక స్థలంలో ఈ రైతు బజార్ ను నిర్వహించేవారు. అప్పట్లో ఈ తాత్కాలిక రైతు బజార్ నిర్వహణపై తెలుగుదేశం పార్టీకి చెందినవారు అనేక ఆటంకాలు సృష్టించారని, రైతులు అక్కడ కూర్చోకుండా అడ్డుకున్నారని, మున్సిపాలిటీలో రకరకాల ఫిర్యాదులు చేసి, రైతు బజార్ నడవకుండా చేశారని అప్పట్లోనే పెద్ద వివాదం నడిచింది. రైతుల మేలు కోసం పెట్టిన బజార్ ను రాజకీయ కారణాలతో అడ్డుకోవడం ఏంటని అప్పట్లోనే రైతులు, ప్రజలు ప్రశ్నించారు.*

ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికి పైగా గడిచినా, ఇప్పటివరకు పలాసలో రైతు బజారు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టలేదు. కనీసం శంకుస్థాపన కూడా చేయలేదు, నిధులు కూడా కేటాయించలేదు. అయినప్పటికీ మళ్లీ అదే కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ వద్ద గల అదే స్థలంలో తాత్కాలిక రైతు బజారు ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రక్రియను చేపట్టింది. అప్పుడు తాత్కాలిక ఏర్పాటును వ్యతిరేకించిన వారే, ఇప్పుడు అదే తాత్కాలిక ఏర్పాటును తమ ఘనతగా, తాము కొత్తగా తెచ్చినట్లుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని పలాస ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఈ నేపథ్యంలోనే వైఎస్ఆర్సీపీ నేత, ప్రముఖ వైశ్య సామాజికవర్గానికి చెందిన ప్రముఖుడు, పలాసలో వందల మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రముఖ జీడి పరిశ్రమ యజమాని అయిన తూముల శ్రీనివాసరావు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. రైతు బజారు నాడు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో మంజూరైందని, అప్పుడు తాత్కాలికంగా కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ లో నడిచినప్పుడు అడ్డుకున్నది ఎవరో అందరికీ తెలుసని, ఇప్పుడు భవనం కట్టకుండా మళ్లీ అదే స్థలంలో తాత్కాలిక బజార్ పెట్టి కొత్తది అన్నట్లు చెప్పుకోవడం ఏంటి అంటూ ఆయన నిజాన్ని నిర్భయంగా పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది, వేల మంది షేర్ చేశారు. అయితే ఈ నిజాన్ని కూటమి నేతలు జీర్ణించుకోలేకపోయారు. క్రెడిట్ చోరీ బయటపడుతుందని, పోస్ట్ పెడితే ప్రజలు నమ్మేస్తారని భయపడి, ఏకంగా ఆయన ఇంటిపై దాడికి తెగబడడం విస్తుగొలుపుతోంది. పలాస రాజకీయాల్లో ప్రశ్నించే గొంతును నొక్కే కొత్త ఒరవడిని తీసుకొచ్చారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే జైలుకు పంపిస్తామని బెదిరించడం, ఇళ్లపైకి వెళ్లి దాడులు చేయడం ఎంతవరకు ప్రజాస్వామ్యం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

*అత్యంత దారుణం ఏంటంటే, తూముల శ్రీనివాసరావు ఇంట్లో లేని సమయాన్ని చూసుకుని ఈ దాడి జరిగింది. తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ఆయన ఇంటికి వెళ్లి, ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆయన భార్యతో దురుసుగా ప్రవర్తిస్తూ, గూండా పంథాలో బెదిరించిన తీరు పలాసలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. తలుపులు బాదుతూ, పెద్దగా కేకలు వేస్తూ, మీ ఆయన సోషల్ మీడియాలో ఏం రాస్తున్నాడో చూసుకోమని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని, కేసులు పెడతామని భయభ్రాంతులకు గురిచేసినట్లుగా తెలుస్తోంది. ఇంట్లో మగవారు లేని సమయంలో ఒక మహిళను ఇలా బెదిరించడం అనేది పలాస చరిత్రలోనే చీకటి రోజుగా మారిందని వైశ్య సంఘం నేతలు, మహిళా సంఘాలు మండిపడుతున్నాయి.*

ఈ దౌర్జన్యం తర్వాత జరిగిన మరో పరిణామం మరింత కలకలం రేపుతోంది. ఈ ఘటన తర్వాత పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గారు స్వయంగా ఫోన్లో తూముల శ్రీనివాసరావు గారి సతీమణితో మాట్లాడిన అంశం ఇప్పుడు పలాసలో హాట్ టాపిక్ గా మారింది. ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి, ఒక పారిశ్రామికవేత్త ఇంట్లో భర్త లేని సమయంలో ఆయన భార్యకు ఫోన్ చేసి మాట్లాడాల్సిన అవసరం ఏమొచ్చింది? ఆ ఫోన్ సంభాషణలో ఏం మాట్లాడారు? బెదిరింపు ఉందా? లేక బుజ్జగింపు ఉందా? అనేది ఇప్పుడు ఎవరి నోట విన్నా ఇదే చర్చ నడుస్తోంది.

---

### క్రెడిట్ చోరీ చేస్తుంది మీరే..

### గత పాలనలో శంకుస్థాపన చేసిన వాటికే మళ్లి శంకుస్థాపనలు.

### మీడియా సమావేశంలో వైకాపా నాయకులు

# దోపిడీ పాలనను ప్రశ్నిస్తే తట్టుకోలేరా...




పలాస, సెప్టెంబర్ 30 : ఇటీ వల పలాస లో కళింగ వైశ్య కులాని చెందిన తూముల శ్రీనివాసరావు ఇట్టికి వెళ్లి బెదిరింపులకు పాల్పడిన విషయం పై బుధవారం సాయంత్రం వైకాపా నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు తూముల శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్కెట్ యాండ్ పై నేను ఏదో దురుద్దేశంతో పోస్టు పెట్టాను అని మా ఇంటికి సోమవారం రాత్రి నేను లేని సమయంలో కొంతమంది వైశ్యులు వచ్చారు. గతంలో అదే ప్రాంగణంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అక్కడ రైతు బజారు కి కేటాయించిన విషయం తెలిసిందే అదే సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొంతమంది కలెక్టర్ కి పిర్యాదు చేసి ఆపించారని సోషల్ మీడియాలో పెట్టాను. దానిపై టీడీపీ నాయకులు నొప్పి తగిలందని మా ఇంటి మీదకు వచ్చారు. నా ఎదుగుదల తట్టుకోలేక టంకాల రవిశంకర్ గుప్తా,శాసనపురి మురళికృష్ణ,జోగ మల్లి అనే టీడీపీ నాయకులు నా పై తప్పుడుగా ప్రచారం చేయిస్తూ కక్ష తీర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు.

పలాస ఏఎంసీ మాజీ చైర్మన్ పి.వి.సతీష్ మాట్లాడుతూ డాక్టర్ సీదిరి అప్పలరాజు ఎమ్మెల్యేగా అయిన తరువాత కాశీబుగ్గ బజారులో ఉన్న చిన్న చిన్న వర్తకులను చూసి వారికి ఏదో ఒకటి చేయాలని అనుకున్నారు. అంతకు ముందు ప్రభుత్వాలు రైతు బజారు ఏర్పాటు చేయటానికి చూశాయి. అనంతరం వైకాపా ప్రభుత్వంలో నేను ఏఎంసీ చైర్మన్ గా ఉన్నప్పుడు రైతు బజారు కోసం రూ. 45 లక్షలు మంజూరు చేస్తూ మూడు రోడ్ల కూడలి వద్ద ఉన్న పాఠశాల వద్ద ఏర్పాటుకు చేయాలని అనుకున్నాము. అదే సమయంలో టీడీపీ నాయకులు కలెక్టర్ కి పిర్యాదు చేసి ఆపించారు. తూముల శ్రీను కూడా అదే అంశాన్ని సోషల్ మీడియాలో పెట్టారు. క్రెడిట్ చోరీ అన్నందుకే వాళ్లకి కోపం వచ్చిందా అని ప్రశ్నించారు. ఇప్పటికీ వైసీపీ తరుపున మేము ఇప్పటికీ పలాస కాశీబుగ్గ రైతు బజార్ విషయంలో క్రెడిట్ చోరీ చేస్తున్నారనే అంటామని తేల్చి చెప్పారు. ఈ విషయంలో ఒక సినిమా క్లైమాక్స్ ని తలపించేలా తూముల శ్రీను ఇంటికి చుట్టుప్రక్కలో మనుషులను ఉంచి కొంతమంది ఆయన ఇంటికి రాత్రి పూట వెళ్లి బెదిరించడం తగదని అన్నారు. కక్షపూరిత రాజకీయాలు చేసి మా కులంలో వైషమ్యాలు రెచ్చగొట్టడం సరికాదని అన్నారు. గతంలో శంకుస్థాపన చేసిన వాటికి మళ్లీ మీరు శంకుస్థాపన చేయడం కంటే పనులు చేపట్టి ప్రజలకు ఉపయోగకరంగా చేయాలని కోరారు. ప్రశ్నిస్తే దాడులు చేస్తామని అనడం సరికాదు. మల్లా శ్రీనివాసరావు, శాసనపూరి మురళి లాంటి వారికి కూడా వైకాపా ప్రభుత్వంలో పనులు చేసి పెట్టాము. టీడీపీ తరుపున మున్సిపల్ అభ్యర్థిగా ప్రకటించుకోవాలని ఆశతో ఉండి ఇలాంటి చర్యలు చేయడం సరికాదని కొంతమందికి హితవు పలికారు. నిబద్ధత ఉంటే వాల్ల అధినాయకత్వం ద్వారా అభ్యర్థిగా ప్రకటించుకోవాలి తప్ప ఇలాంటి దాడులకు పాల్పడి ఏదో బలప్రదర్శన చేయకూడదని అన్నారు. మాకూ సమయం వస్తుంది అప్పుడు ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటని అన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బోర క్రిష్ణారావు మాట్లాడుతూ రైతు బజారు విషయంలో టీడీపీ ఇలాంటి చర్యలు తగవని గతంలో వారు సోషల్ మీడియాలో పెట్టిన పోష్టులు పరిశీలన చేయాలని కోరారు. గతంలో రైతు బజార్ విషయంలో నిలుపుదల చేయడానికి కలెక్టర్ కి పిర్యాదు చేసిన వ్యక్తులే ఈ రోజు ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్నారు.

పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ తీరు చూస్తే మరీ ఘోరంగా ఉందని అదే సంస్కృతి పలాస నియోజకవర్గం లో కూడా చూపిస్తున్నారని అన్నారు. వాస్తవానికి రైతు బజార్ ని గత వైకాపా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అనుకుంటే మీరే పిర్యాదులు చేసి ఆపించారు. గతంలో ఎస్సీ హాస్టల్ ఉన్న ప్రదేశంలో అప్పటి ఎమ్మెల్యే గౌతు శివాజి శంకుస్థాపన చేశారు. అయితే అదే సమయంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు కోర్టుకు వెల్లి ఆపించిన విషయాన్ని వైకాపా పార్టీకి ఆపాదించడం సరికాదని అన్నారు. గతంలో టీడీపీ హయంలో డోకి హరీష్ మృతికి కారణం అయింది మీరుకాదా. అలాగే పి.వీ సతీష్ పై దాడికి పాల్పడలేదా ఇలాంటి చర్యలు పౌర సమాజం చూస్తు ఊరుకోదని అన్నారు. వాస్తవాలు మరిచిపోయి తెలుగుదేశం ప్రవర్తిస్తుందని అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కృషి వలన గతంలోనే రైతు బజారుకి స్థలం కేటాయించారు. వాస్తవాలు చర్చించాలంటే భహిరంగ చర్చకు రావాలని కోరారు. బెదిరింపులకు వెనక్కు తగ్గే నాయకులు ఈ పలాసలో ఎవరూ లేరని హెచ్చరించారు. రాత్రి తొమ్మిది గంటల సమయంలో ఇంటిపైకి వెల్లి దాడి చేయడం వారిని ప్రోత్సహించడం సరికాదన్నారు. పలాస ఎమ్మెల్యే పరిపాలనపై ప్రజల్లో అసంతృప్తి నెలకొంది కాబట్టి ఆ అక్రోషాన్ని తట్టుకోలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతుంది. ఇసుకా అస్క(ఊక) ,కంకర,భూ దోపిడీలు,లిక్కర్ బాటిల్ పై పది రూపాయలు అధిక ధరలు దోపిడీపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని అందుకే ఈ పాలన దోపిడీ పాలన అని అన్నారు. మీ పరిపాలనలో ఎమ్మార్వో ప్రాణాలకు రక్షణ లేదని స్టేట్మెంట్ ఇచ్చిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు మీరు మా పార్టీ నాయకులకు ఇబ్బంది కలించవచ్చు కానీ మాదంటూ రోజు వస్తే తిరిగి చెల్లించేస్తామని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మల్లా సురేష్, మాజీ ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ, శ్రీను మాష్టారు, నర్తు వెంకటరమణ శాసుమాను శ్యామ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతరం

# రిజర్వు తీర్పులో మరో మలుపు


E-COURTS
HIGH COURTS OF INDIA
High Court of Andhra Pradesh
Back
Principal Bench at Andhra Pradesh
Case Details

| | | |
|---|---|---|
| Case Type | : WP | |
| Filing Number | : 23872/2021 | Filing Date: 17-08-2021 |
| Registration Number | : 17924/2021 | Registration Date: 21-08-2 |
| CNR Number | : APHC01-029905-2021 | |

Case Status

| | |
|---|---|
| First Hearing Date | : |
| Next Hearing Date | : Next Date is not given |
| Stage of Case | : ADMISSION (MUNICIPAL ADMN.) |
| Coram | : 3584LISA GILL , CHALLA GUNARANJAN |
| Bench | : Division Bench |
| State | : ANDHRAPRADESH |
| District | : SRIKAKULAM |
| Judicial | : WRIT Section |
| Not Before Me | : |

### హైకోర్టు తీర్పు రిజర్వ్‌లో ఉండగా కుశాలపురం పిల్‌పై సర్వత్రా చర్చ

### కొత్త వ్యాజ్యంతో ప్రక్రియ మళ్లీ మొదటికొస్తుందా?

### కార్పొరేషన్‌లో 7 పంచాయతీల కలయికపై కొనసాగుతున్న సందిగ్ధత

### ప్రధాన తీర్పుతోనే ముడిపడి ఉన్న కుశాలపురం పిటిషన్ భవితవ్యం..

శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏడు పంచాయతీలను విలీనం చేస్తూ వైకాపా తెచ్చిన చట్టం మీద హైకోర్టు తీర్పు రిజర్వ్‌లో ఉండగా, కుశాలపురం పంచాయతీ నుంచి బీజేపీ నాయకుడు పైడి సాంబమూర్తి సోమవారం కొత్తగా ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడంపై ఇప్పుడు నగరంలో కొత్త చర్చ మొదలైంది. 2021లో చట్టం చేసిన తర్వాత కేసు ఓ కొలిక్కి రావడానికి ఇన్నాళ్లు సమయం పట్టిన తర్వాత ఇప్పుడు మళ్లీ పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేస్తే కథ మొదటికొస్తుందని అంతా భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి తీర్పు రిజర్వ్‌లో ఉండటం మాటే వాస్తవమైతే, ఇప్పుడు కొత్తగా వేసిన పిల్ మీద కేసు మరికొన్నాళ్ల పాటు నడిచే అవకాశం లేదు. ఇంకా వాదనలు కొనసాగుతుంటే మాత్రం పిల్‌ను పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. వాస్తవానికి మంగళవారం హైకోర్టులో వాదనలు ముగిసిన తర్వాత మళ్లీ ఎప్పటికి ఈ వాయిదా ఉందో పేర్కోలేదు. ప్రస్తుతం ఆ రికార్డే ఆన్‌లైన్‌లో చూపిస్తుంది. అంటే.. తీర్పు రిజర్వులో ఉంది అన్న వాదనకు ప్రస్తుతానికి బలం కనిపిస్తోంది. పంచాయతీల విలీనం సబబేనంటూ తీర్పు వస్తే కుశాలపురం నుంచి పైడి సాంబమూర్తి వేసిన పిల్‌కు కూడా అదే వర్తిస్తుంది. లేదూ పంచాయతీల విలీన చట్టం చెల్లదని తీర్పు వస్తే, ఈ పిల్‌కు కూడా అదే వర్తిస్తుంది. అందుకే ప్రస్తుతం ఈ పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ పరిశీలన దశలో ఉంది. తీర్పు ఇచ్చేముందు కంటెంట్‌ను పరిశీలించి, అందులోనే భాగం చేస్తారని న్యాయనిపుణులు చెబుతున్నారు. కాబట్టి కుశాలపురం కేసును ఇప్పుడు ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అవసరం లేదు. ఇప్పటికే ఏడు పంచాయతీలకు సంబంధించిన కేసు వాదనలు ముగిశాయి కాబట్టి ఇదీ అందులో భాగమే కనుక అదే తీర్పు వర్తిస్తుంది.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ధ్యేయం



పొందూరు, సెప్టెంబర్ 30 : కూటమి ప్రభుత్వంలో మహిళలే మహారాణులని, వారిని కేవలం స్వయం సహాయక సంఘాల సభ్యులుగానే కాకుండా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. పొందూరులోని సాయిబాబా వీవర్స్ సొసైటీ నూతన భవనంలో డీఆర్‌డీఏ-సెర్ప్ ఆధ్వర్యంలో ఖాదీ క్లస్టర్ ఏర్పాటులో భాగంగా మహిళలకు 20 మగ్గాలపై నిర్వహించనున్న ఉచిత చేనేత శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం వారిరువురూ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఆధునిక పద్ధతుల్లో నాణ్యమైన చీరల తయారీపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన పొందూరు చేనేత సంప్రదాయాన్ని ఆధునిక సాంకేతికతతో అనుసంధానించి మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు స్థానికంగానే ఉపాధి మార్గాలు చూపిస్తూ ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపొందించినట్లు వివరించారు.

అప్పట్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన డ్వాక్రా వ్యవస్థ వల్ల నేడు మహిళా సంఘాలకు బ్యాంకుల నుంచి పెద్ద ఎత్తున రుణాలు లభిస్తున్నాయని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుని కుటుంబాలకు ఆసరాగా నిలవాలని కూన రవికుమార్, స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. శిక్షణ పొందిన మహిళలకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మార్కెటింగ్ అవకాశాలను సైతం సమకూరుస్తామని, పొందూరు ఖాదీ ప్రాశస్త్యాన్ని పునరుద్ధరిస్తూ చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకొస్తామని వెల్లడించారు. మహిళలు ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్ సహా స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, చేనేత రంగ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




# ఆడపిల్లల ఆత్మరక్షణకి మార్షల్ ఆర్ట్స్ దోహదం

### – శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం : ఆడపిల్లల ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ దోహదం చేస్తాయని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శారీరక ధృడత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని మార్షల్ ఆర్ట్స్ పెంపొందిస్తాయన్నారు. ప్రస్తుతం సమాజంలో మహిళలు,యువతులపై దాడులు పెరిగిపోతున్నాయని వాటి నుంచి కాపాడుకునేందుకు బాలికలు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుదవారం బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ ను ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు,సమగ్ర శిక్ష ఏపిసి వేణుగోపాలరావులతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం డా.పెంకి సుజాత,తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను,బహుజన నేత కంఠ వేణు,సీనియర్ జర్నలిస్టు ఎం.సుధీర్ వర్మ తదితరులు అంతా పాల్గొన్నారు. అతిథుల సమక్షంలో తైక్వాండో కోచ్ లు విద్యార్థినులకి ఆత్మరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యల కోసం వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ అనుకొని ఆపదలు ఎదురైనప్పుడు వాటి నుంచి మార్షల్ ఆర్ట్స్ ద్వారా స్వీయ రక్షణ పొందవచ్చునన్నారు. విద్యతో పాటు క్రీడలు విద్యార్థులకు అవసరమన్నారు. ముఖ్యంగా బాలికలు తైక్వాండో వంటి ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవడం వల్ల వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. క్రీడలలో రాణించిన వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం క్రీడా కోటాను పెంచిందని ఉన్నత చదువులు ,ఉద్యోగాలలో రిజర్వేషన్లు క్రీడాకారులకు ఉపయోగపడతాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పోర్ట్స్ కోటాలో డిఎస్సీ ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. ఎంతో మంది క్రీడాకారులకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మానవవనరుల శాఖ మంత్రి లోకేష్ బాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు విద్యకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థుల కోసం పుస్తకాలు,యూనిఫారంలు,బ్యాగ్ లు ఇలా అన్నీ ఉచితంగా అందిస్తుందన్నారు. తల్లికి వందనం అమలు చేయడం ద్వారా ఆయా కుటుంబాలకు ఆర్థికంగా ప్రభుత్వం చేదోడువాదోడుగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదవులలో రాణించాలని ఎమ్మెల్యే శంకర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు మాట్లాడుతూ విద్యార్థులలో అనంతమైన శక్తి సామర్థ్యాలు ఉంటాయన్నారు. ఆత్మవిశ్వాసం కొరవడటం,భయం,బిడియం వల్ల సమర్థవంతంగా రాణించలేకపోతున్నారన్నారు. తైక్వాండో శిక్షణ ద్వారా విద్యార్థినులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ధైర్యంగా ముందుకు సాగుతూ ఏదైనా సాధించగలమనే ధీమా వారిలో పెరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకుని మార్షల్ ఆర్ట్స్ లో మెళకువలు నేర్చుకోవాలని ఆయన సూచించారు. సమగ్ర శిక్ష ఏపిసి వేణుగోపాలరావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా 387 స్కూళ్ళలో బాలికలకు ఆత్మరక్షణ శిక్షణను అందించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. శ్రీకాకుళం జిల్లా తైక్వాండో అసోసియేషన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అమలవుతుందని స్పష్టం చేసారు. విద్యార్థినులు చక్కగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్ట్రాంగ్ గా తయారవ్వాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను మాట్లాడుతూ బండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ (భీమా) అకాడమీ ఆద్వర్యంలో జరుగుతున్న మార్షల్ ఆర్ట్స్ శిక్షణను జిల్లాలో తైక్వాండో అసోసియేషన్ పర్యవేక్షిస్తుందని కోచ్ ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేసారు. పాఠశాల హెచ్.ఎం డా.పెంకి సుజాత మాట్లాడుతూ బాలికలు అంతా చదవుతో పాటు క్రీడలలో రాణించాలని సూచించారు. బాలికల కోసం మార్షల్ ఆర్ట్స్ శిక్షణను పాఠశాలల్లో అందజేయడం శుభపరిణామమన్నారు. గత ఏడాది కూడా పాఠశాలల్లో ఆత్మరక్షణ విద్యలో శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఏడాది కూడా శిక్షణ ఇస్తుండడం బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు దివాకర్ ,హరి, అసిరమ్మ ,లుకలాపు నాగరాజులతో పాటు తైక్వాండో కోచ్ లు మజ్జి గౌతమ్ ,నవీన్ ,రాహుల్ ,హేమంత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల రహిత "సమాజ నిర్మాణానికి" ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

### – డాక్టర్ పైడి. సింధూర

### – బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన

శ్రీకాకుళం నగరం :స్థానిక ఆర్టీసీ ఆవరణలో బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ పైడి సింధూర ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 'సే నో టు డ్రగ్స్' నినాదంతో ప్రజలకు, ముఖ్యంగా యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై, బాటసారులకు, ప్రయాణికులకు, యువతకు, స్థానికులకు అవగాహన కల్పించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ పైడి సింధూర (ఎంఎస్ ఈ.ఎన్టి ) మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నెల రోజులపాటు సేవా సంకల్ప్ అభియాన్ పేరిట కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, నేడు 14వ రోజుకు చేరుకుందని గుర్తుచేశారు. ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజూ ఒక సేవా కార్యక్రమాన్ని చేపడుతున్నామని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల ద్వారా ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆమె అన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక సంస్థలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. యువత తమ భవిష్యత్తుపై దృష్టి సారించి విద్య, ఉద్యోగం, క్రీడలు, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాల్లో పాల్గొనాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్ల మహిళా మోర్చ జనరల్ సెక్రటరీ సురవరపు. పద్మ, మాధవి, ఉపాధ్యక్షురాలు గౌతమి, అప్పల నరసమ్మ, భవాని, బీజేపీ జిల్ల మహిళా మోర్చా ఇతర సభ్యుల బృందం, స్థానికులు పాల్గొన్నారు.




Printed by SIRIGIRI VARADARAJU, and published by SIRIGIRI VARADARAJU, on behelf of SIRIGIRI VARADARAJU, and printed at: Kranthi Publications, D.No.2-504/1 Aditya Nagar Colony, Arasavilli, Srikakulam, Srikakulam Dist. ANDHRA PRADESH STATE - 532 401, Published at : Kranthi Publications, D.No.2-504/1. Srikakulam Dist. ANDHRA PRADESH STATE - 532 401, Editor: SIRIGIRI VARADARAJU, Email: navararamraju@gmail.com, Cell: 9959007255, 8340844777